




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 13 | జూలై | 2024 | పేజీలు : 8


### ప్రజల సంక్షేమమే
# ప్రభుత్వ లక్ష్యం

**అధికారులు,అంకితభావంతో పని చేయాలి**

**ఏజెన్సీ ప్రాంతాల్లోఅభివృద్ధి పనులకు ఆటంకం కలిగించవద్దు**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

కొత్తగూడ, జులై,12,(మేజర్ న్యూస్ (సూర్య): ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజల నుండి వినతుల ను మంత్రి ధనసరి అనసూయ సీతక్క స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని రెండు మండలాలు గంగారం, కొత్తగూడ లాల ప్రజల సౌకర్యార్థం ప్రతీ (15) రోజులకు ఒకసారి వారికోసం ప్రజా దర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించాలని జిల్లాలో నూతన అధికారులు వచ్చిన తర్వాత మొదటిసారిగా శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మంత్రి తెలిపారు.ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే అధికారులు ఇక్కడి ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని, వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే వారికి సహాయం అందించాలని ఆమె అన్నారు, ఏజెన్సీ గ్రామాల్లో సానిటేషన్, వైద్య ఆరోగ్యశాఖ, విద్య ప్రభుత్వం మిగతా 8లో..




## భవిష్యత్తు తరాలకు అందించాల్సింది ఆస్తులు కాదు
# ప్రకృతిని

**సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారం**

**పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాల చేస్తా**

**దేవాదుల సాగునీటితో పంట దిగుబడి పెరిగింది**

**ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, జులై 12,మేజర్ న్యూస్ (సూర్య): భవిష్యత్తు తరాలకు అందించాల్సింది ఆస్తులు కాదని ప్రకృతినని సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారమని ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లు అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా మిగతా 2లో..




5 లో

## ప్రేమోన్మాది బన్నీ అరెస్ట్

ఎవరికీ దక్కొద్దనే దాడి

రెక్కి నిర్వహించి పథకం ప్రకారం హత్యలు

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్

### హనుమకొండలో
## ట్రాఫిక్ మళ్లింపు

7 లో




## ఆసుపత్రిలో వృద్ధురాలు మృతి

మృతురాలు బంధువులు ఆందోళన



2 లో

## సెప్టెంబర్ 9లోగా కాళోజి కళాక్షేత్రం పనులు పూర్తి చేయాలి

కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

కాళోజీ కళా క్షేత్రం నిర్మాణ పనులను కుడా వైస్ చైర్మన్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి పరిశీలించిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



2 లో



## సెప్టెంబర్ 9లోగా కాళోజి కళాక్షేత్రం పనులు పూర్తి చేయాలి



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 12, మేజర్ న్యూస్: సెప్టెంబర్ 9లోగా కాళోజీ కళా క్షేత్రం పనులు పూర్తిచేయాలని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కు డా వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఇనగాల కాళోజి కళా క్షేత్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 లో శంకుస్థాపన చేసి తొమ్మిదేండ్లు గడిచినా పనులు పూర్తి చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళా క్షేత్రం నిర్మాణ పనుల పై సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని, సెప్టెంబర్ 9న కాళోజీ జయంతి సందర్భంగా కళా క్షేత్రాన్ని ప్రారంభించాలని ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. జీ ప్లస్ ఫోర్ మాడల్ లో నిర్మిస్తున్న క్షేత్రంలో ఒక్కో అంతస్తులో ఒక్కో ప్రత్యేకత ఉండేలా జరుగుతున్న సూపర్ స్ట్రక్చర్ నిర్మాణం, ఇంటీరియర్, మెకానికల్, ఎలక్ట్రికల్, ల్యాండ్ స్కేపింగ్, పాత్ వే, పార్కింగ్ పనులు, గ్రౌండ్ ఫ్లోర్ లోని ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం, రిహార్సల్ రూమ్స్, గ్రీన్ రూం, మొదటి అంతస్తులో ఆర్టీయం, ఫ్రీ ఫంక్షన్ వేదిక, ఆఫీస్ రూంలు, ఫుడ్ కౌంటర్, స్టోర్ రూమ్స్, వాష్ రూమ్స్, మూడు , నాలుగు అంతస్తుల్లో ఫ్రీ ఫంక్షన్ హాల్స్, లాబీ, బాల్కనీ, టెర్రస్, క్యాట్ వాక్ లాబీ నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## కాంపౌండ్ వాల్ పనులు ప్రారంభించిన ప్యాక్స్ చైర్మెన్ రడం శ్రీదర్



గీసుగొండ జులై 12 మేజర్ న్యూస్ (సూర్య) గీసుగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కు సంబంధించి పోతరాజు పల్లిలోని స్థలంలో ఎస్డిఎఫ్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ పనులకు ప్యాక్స్ చైర్మెన్ రడం శ్రీదర్ పనులు ప్రారంభించారు .ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మెన్ మాట్లాడుతూ సొసైటీ పరిధి లోని భూమి ఆక్రమణకు గురవుతుందన్న సమాచారం మేరకు సొసైటీ అభివృద్ధి కోసం టీఎస్ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 5 లక్షల రూపాయల నిధులు కేటాయించినందుకు ప్యాక్స్ చైర్మెన్ రడం శ్రీదర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేందర్, డిసిసిబి డైరెక్టర్ పోలిపాక శ్రీనివాస్, డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ పరకాల అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి,ప్రభాకర్,యాదగిరి, సురేష్,మాణిక్యం,మాజీ సర్పంచులు వీరమల్లు,మంద బాబురావు నాయకులు దొమ్మాటి శంకర్, నర్సింగరావు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలకు అందించాల్సింది ఆస్తులు కాదు ప్రకృతిని



మొదటి పేజీ తరువాయి..

స్టేషన్ ఘనపూర్ మండలంశివునిపల్లి గ్రామంలోని పాలిటెక్నిక్ కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ లు మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధిగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య హాజరై మాట్లాడుతూభూ మండలంలోని సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారామన్నారు.భవిష్యత్ తరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలి అంటే ఒక్కొక్కరు 5 మొక్కలు నాటడంతో పాటు మొక్కలను సంరక్షించలన్నారు. మన భవిష్యత్తు తరాలకు అందించాల్సింది ఆస్తులు కాదని ప్రకృతినిఅని తెలిపారు.ప్రజల మనుగడకు చెట్లు ఉండాలని అడవిని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందన్నారు.పద్మశ్రీ వనజీవి రామయ్య వనాల సంరక్షణ, పచ్చదనం పెంచేందుకు తన జీవితాన్నే అంకితం చేశారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మొక్కల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల పేర్కొన్నారు.గ్రామ గ్రామాన పండ్ల చెట్లు, వేప చెట్లు ఎక్కువగా పెంచేలా చూడాలని పాల్ టెక్నిక్ కళాశాలలోనీటి వసతి తక్కువ గా




ఉన్నందున తన ఎంపీ ఫండుద్వారా వాటర్ ప్లాంటును ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.₹ఎమ్మెల్యే కడియం శ్రీహరి₹ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.ఇందులో భాగంగా నాటిన ప్రతి మొక్కను కాపాడాలనిజనగామ జిల్లాలో ఉన్న 1 శాతం అడవులను 33 శాతానికి పెంచుకోవాలని తెలిపారు.ఈ ఏడాది కోటి మొక్కలు నాటే విధంగా జిల్లా కలెక్టర్, డీఎఫ్ ఓ ప్రణాళిక రూపొందించాలన్నారు.యుద్ధ ప్రాతిపదికన జనగాం జిల్లాలో అడవులను పెంచే కార్యక్రమం చేపట్టాలనిజిల్లాలోని మండల కాంప్లెక్స్ లతోపాటు, స్కూల్స్, కాలేజీలు, ప్రభుత్వ భూముల్లో మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు.పాలిటెక్నిక్ కళాశాలలో అడిషనల్ కోర్సులతో పాటు జాబ్ ఓరియంటెడ్ కోర్సులను ప్రవేశపెడతామనిపాలిటెక్నిక్ కళాశాలలో త్వరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే గ్రీన్ ఫండ్, ఈజీఎస్ నిధుల ద్వారా అధిక మొత్తంలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలన్నారు.హడావుడి జీవితాల్లో అవసరాలను మర్చిపోతున్నామని పచ్చదనం కంటికి ఆనందాన్నిస్తుందని అందుకే ప్రతి ఒక్కరు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్, డీఎఫ్ఓ లావణ్య, డిపిఓ అనిల్ కుమార్, డీఆర్డీఓ మొగులప్ప,ఆర్డీవో డిఎస్ వెంకన్న,డీ ఎల్ పీవో వెంకటప్రసాద్, ఎంపీడీఓ ఉమాదేవి,ఎంపీవో సుధీర్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ పోచయ్య,పంచాయతి కార్యదర్శుల మండలాధ్యక్షుడు తిరునగరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రితం సన్మాన సభకు బయలుదేరిన పరకాల ఎస్సీ సెల్ నాయకులు



పరకాల జులై 12 మేజర్ న్యూస్ (సూర్య) హైదరాబాద్ మసబ్ ట్యాంక్ భవన్ లో తెలంగాణ షెడ్యూల్ కులాల కార్పొరేషన్ ఎస్సీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన నగరగారి ప్రితం సన్మాన సభకు శుక్రవారం పరకాల ఎస్సీ సెల్ నాయకులు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , రాష్ట్ర మంత్రులు విచ్చేస్తున్న సందర్భంగా పరకాల మండల,పట్టణం నుండి హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లారు. ఉమ్మడి పరకాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు చెరుపెల్లి మొగిలి, బొచ్చు జెమిని, మడికొండ సంపత్, బొచ్చు సంపత్, ఒంటేరు సుధాకర్, మంద రమేష్ లు తరలి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు



## ఆసుపత్రిలో వృద్ధురాలు మృతి

### మృతురాలు బంధువులు ఆందోళన



నర్సంపేట జూలై 12 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని నెక్కోండ రోడ్డు లోని నర్సంపేట న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో మండలం లోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన భాషబోయిన ఓదమ్మా (70) శుక్రవారం అనారోగ్య సమస్యతో ఆసుపత్రి లో చేరిందని,ఈ క్రమంలో చికిత్స చేస్తున్న డాక్టర్ అమృత్ రెడ్డి ఓదమ్మ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆమె మృతి చెందిందని బంధువులు హాస్పిటల్ లో ఆందోళన చేశారు.విషయం తెలుసుకున్న పట్టణ సీఐ రమణమూర్తి,ఎస్ ఐ ప్రవీణ్ లు ఆసుపత్రి కి చేరుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు.విషయం తెలుసుకున్న బంధువులు,గ్రామస్థులు ఆస్పత్రి ముందు మృతురాలు బంధువులు ఆందోళన చేసి మాకు న్యాయం చేయాలని,డాక్టర్ ను శిక్షించాలి అంటూ నినదించారు.పోలీసులు న్యాయం చేస్తామని తెలపడం తో ఆందోళన విరమించి ,మృతదేహాన్ని అంబులెన్స్ లో చంద్రయ్యపల్లి కి సాయంత్రం తరలించారు.సంబంధిత డాక్టర్ తప్పు జరిగింది అని తెలపడంతోనే బంధువులు ,గ్రామస్థులు శాంతించినట్లు తెలిసింది.ఈ సందర్భంగా డాక్టర్ కు మృతురాలి బంధువులకు సెటిల్మెంట్ జరిగినట్లు వినికిడి.

## శభాష్ బొట్టు రమేష్

## గాయాలైన విద్యార్థినికి చేయూత

### పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో రూ.46 వేలు అందజేత



కేసముద్రం, జూలై 12, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో 9వ,తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని గత రెండు రోజుల క్రితం స్కూల్ బిల్డింగ్ మొదటి అంతస్తు పై నుండి కింద పడి తీవ్ర గాయాలపాలై ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం పాఠకులకు విధితమే.విద్యార్థినికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని తలచిన పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్ పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో రూ.46,100 సేకరించి శుక్రవారం బాధిత విద్యార్థిని కుటుంబ సభ్యులకు అందజేశారు. విద్యార్థిని వైద్య ఖర్చుల నిమిత్తం నగదు సేకరించి, బాధితురాలి తల్లిదండ్రులకు అందజేసిన పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్ ను ప్రజలు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్ బానోతు రవి, కమిటీ సభ్యులు ధరంసోత్ బాలు, వైస్ ప్రెసిడెంట్ బాలు,లాల్ సింగ్, విజయ్,బానోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమోన్మాది నాగరాజును ఎన్కౌంటర్ చేయాలి

జఫర్ గడ్, జులై 12 మేజర్ న్యూస్ (సూర్య): గిరిజన అమ్మాయి తల్లిదండ్రులను దారుణంగా హత్య చేసిన ప్రేమోన్మది నాగరాజును ఎన్కౌంటర్ చేయాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి జువారి.రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలోని గుండేంగా గ్రామంలోని చింతల్ తండాలో ప్రేమోన్మాది నాగరాజు అతి కిరాతకంగా ప్రవర్తించి గిరిజన అమ్మాయిని ప్రేమ పేరుతో మోసం చేసి లొంగకుంటే ఆమె తల్లి దండ్రులైనా శ్రీనివాస్ సుగుణ దంపతులను వేట కొడవళితో నరికి చంపి దీపికా ఆమె సోదరుడుని నరికి గాయాల పాలు చేసినా దుండగుడిని ఎన్కౌంటర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వాలు మారినా చట్టాలు కొత్త కొత్తగా చేసినా గిరిజన బిడ్డల పై అడుగడుగునా దుండగులు దాడులు చేస్తూనే ఉన్నారన్నారు తల్లిదండ్రులను చంపి పిల్లలను అనాధాలుగా చేసినా వాడికి శిక్ష వేసి జేల్లో పెట్టి మేపడం కంటే వాళ్ళను ఎలా చంపాడో అలాగే వాడిని తగిన శాస్తి జరగాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాపితంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ఏపీకి చెందిన వలస కూలీ హత్య



గీసుగొండ జులై 12 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని జాన్ పాక వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రవి అనే వ్యక్తిని గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు గీసుగొండ సిఐ బాబులాల్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రవి అనే వ్యక్తి వరంగల్ కు లేబర్ పని నిమిత్తం వచ్చాడని,రోజు వారి కూలి పనులు చేసుకుంటూ ఉంటాడని, గురు వారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రవిని హత్యచేసినట్లు తెలి పారు.హత్య జరిగిన ప్రదేశాన్ని సిఐ పరిశీలించారు.అతని మృతదేహం వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ మార్చురీలో భద్రపరిచామని, మృతుడి వివరాలు తెలిస్తే 8712685031, 8712685240 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బాబులాల్ తెలిపారు.

# పంట పొలాలను తలపిస్తున్న సిసిరోడ్లు



### బురద రోడ్లపైవరి నాట్లు వేస్తూ నిరసన తెలిపిన తండావాసులు

### చినుకులతడికేచెరువులా మారుతున్న గ్రామం



నెల్లికుదురు జూలై 12 మేజర్ న్యూస్(సూర్య) : మండలంలోని బంజార తండాలోచినుకు కురిస్తే చాలురోడ్లన్నీ బురదమయం అవుతున్నాయని తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం మండలంలోని బంజర గ్రామశివారుమాలోతు తండాలోని సీసీ రోడ్లపై నిలిచి ఉన్న వర్షపునీరు పంట పొలాలను తలపిస్తుండడంతోతండావాసులు రోడ్లపై నాటువేసి నిరసనవ్యక్తం చేశారు.అనంతరం తండావాసులు మాట్లాడుతూచిన్న వర్షానికి కూడా నీరు వెళ్ళడానికి మార్గం లేకవర్షపు నీరు రోడ్లపైకివచ్చి నిలిచి ఉంటుందని,వర్షపు నీరుపడ్డది పడ్డట్టు వెళ్లిపోవడానికి మార్గం చేయాలని,లేదంటే రోడ్డు వెడల్పు చేసినీరునిల్వ ఉండకుండా చూడాలనిఅధికారులనికోరారు.సీజనల్ వ్యాధులు సమయంకావడంతోవల్లనీరు నిల్వ ఉండడం దోమలు అధికమైవిష జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.తండావాసులు క్షేమంకోరి ముందు చర్యలుచేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాలోతుబిక్షం,కిషన్, తిరుపతి, నరేష్,బానోతు జ్యోతి,మాలోతు రమేష్, నీల, మంజుల,తదితరులు ఉన్నారు.

## బాధ్యతలు చేపట్టిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజు



కేసముద్రం,జూలై 12, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ముఖ్యమంత్రి సల హాదారు,మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి కృషితో కేసముద్రం మండల కేంద్రంలో నూతనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా మహబూబాబాద్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సందర్శించి పరిశీలించిన అనంతరం కళాశాల ప్రారంభానికి ఏర్పాట్లు చకచకా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కేసముద్రం లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ సంవత్సరం నుండే బిఏ, బీకాం, బీఎస్సీ (ఎంపీసీ, బి జెడ్ సి) గ్రూపుల్లో విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తామని చెప్పారు. దోస్త్ విధానం ద్వారా ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆయా గ్రూపులో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. మహబూబాబాద్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ ద్వారా కూడా కేసముద్రం డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందడానికి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు హాల్ టికెట్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుతో లింక్ చేసిన మొబైల్ నెంబర్, స్టడీ సర్టిఫికెట్, రెండు ఫోటోలు, సంతకంతో పాటు రూ.450 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ మేరకు డిగ్రీ కళాశాల నిర్వహణకు అవసరమైన తరగతి గదులను కార్యాలయాన్ని కేటాయించారు. నూతనంగా ఏర్పాటు అయిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపల్ డాక్టర్ రాజును జూనియర్ కళాశాల అధ్యాపకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు



## కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు

### ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్

కేసముద్రం,జూలై 12, మేజర్ న్యూస్ (సూర్య): కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునని కల్వల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అన్నారు.కల్వల పాఠశాల విద్యార్థిని కోయగుర హరిణి ప్రతిష్టాత్మకమైన త్రిపుల్ ఐటీ బాసరలో సీటు సాధించిన నేపథ్యంలో శుక్రవారం పాఠశాలలో హెచ్ఎం బండారు నరేందర్ అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ఎం బండారు నరేందర్ మాట్లాడుతూ.. హరిణి చురుకైన విద్యార్థిని,పదవ తరగతి మొదటి నుండి కష్టపడి,ఇష్టపడి చదవడం వల్లనే త్రిబుల్ ఐటీ బాసరకు మొదటి దశలోనే ఎంపికైందని,ఈ విద్యా సంవత్సరం కేసముద్రం మండలంలోనే త్రిబుల్ ఐటీ కి ఎంపికైన మొదటి విద్యార్థి అని అన్నారు. కష్టపడి చదివితే ఫలితం తప్పకుండా ఉంటుందని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా చదివి మంచి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని,తద్వారనే పాఠశాలకు, తల్లిదండ్రు లకు, గ్రామానికి పేరు వస్తుందని అన్నారు. మిగతా విద్యార్థులందరూ హరిణిని స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని త్రిబుల్ ఐటీ సీట్లు సంపాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హరిణినీ, తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయ బృందం సత్కరించి, రూ.5116 నగదు బహుమతిని అందజేశారు. అలాగే అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గంట పుష్పలత రూ.1016, మాజీ చైర్మన్ లింగాల పిచ్చయ్య రూ.1500 నగదు బహుమతి అందజేసి సత్కరించారు. వీరితో పాటు మాజీ వార్డ్ మెంబర్ గంట కవిత,గ్రామ సీఏ మాందాటి కళావతి , గ్రామ ప్రముఖులు గండి శ్రీనివాస్ తదితరులు విద్యార్థినిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు కోయగూర దేవేందర్ ,కవిత,పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆర్. ఏకాంబరం, తండ సదానందం ,బి.సత్యనారా యణ, ఎం.యాకాంబరం, ఆర్.బిక్షపతి,వి.రాజేంద్ర చారి, బి.బాలశౌరెడ్డి, కే రాములు, ఎం శ్రీనివాస్, కే పార్వతి, వి.రాము, ఎండి జుబేర్ ఆలీ,ఎస్ రాధ,ఎస్ సునీల్,పీఈటి కొప్పుల శంకర్, సీఆర్పి ఉదయ్, ఆఫీస్ సబార్డినేట్ యు. నవీన్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాకాలం ముంపుకు గురయ్యే ప్రాంతంలో నివసించే వారికి ఇంటి స్థలాలు కేటాయించాలి



వెంకటాపురం నూగూరు జులై 12 సూర్య మేజర్ న్యూస్: వరదల సమయంలో వెంగళరావు పేట, టేకుల బోరు, తురసవానిగూడెం అనేగ్రామాలు ముంపు కి గురి కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ అన్నారు వెంకటాపురం మండలం వెంగళరావు పేట గ్రామం వర్షాకాలం ముంపుకు గురయ్యే ప్రాంతంలో నివసించే వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని వరదల సమయంలో వెంగళరావు పేట, టేకుల బోరు, తురసవానిగూడెం అనేగ్రామాలు ముంపు కి గురి కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతూ బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు మండల తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ యు డి సి సమ్మయ్య కి వెంగళరావుపేట గ్రామస్తులు శుక్రవారం వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా వర్షాకాలంలో పక్కనే ఉన్న బలకట్టు వాగు ఉప్పొంగడంతో తన గ్రామం ముంపుకు గురవుతుందని అలా అయినప్రతిసారి తమ గ్రామానికి అనుకున్న వెంకటాపురం మండల కేంద్రంలో తల దాసుకుంటున్నాం అని తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తమకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని యు డి సి సమ్మయ్య ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో దళిత మోర్చా అధ్యక్షులు కోగి ల శ్రీను ఎస్ టి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కుంజ నరేంద్ర బట్ట రవికుమార్ బట్ట సురేష్ సదనపల్లి నాగేశ్వరరావు మాటూరి ముత్తయ్య పాల్గొన్నారు

## ఎంపీ రవిచంద్రను కలిసిన మున్నూరుకాపు నాయకులు



కేసముద్రం, జూలై 12, మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రను మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్నూరుకాపు నాయకులు శుక్రవారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం కేసముద్రం అధ్యక్షులు చందా గోపి, కోశాధికారి సింగంశెట్టి యాకాంతం, మున్నూరు కాపు మండల అధ్యక్షులు కమటం శ్రీనివాస్,మున్నూరు కాపు సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు బనిశెట్టి వెంకటేష్,అయ్యగారి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ మామిడి శోభన్, మామిడి అశోక్ తదితరులు ఎంపీ రవిచంద్రను కలిసి కేసముద్రం లోని ఎం.కే కన్వెన్షన్ హాల్ నిర్మాణం తో పాటు సంఘానికి సంబంధించిన వివిధ అంశాలను వివరించారు.

## గుడుంబా తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

### 20 లీటర్ల గుడుంబా స్వాధీనం



పరకాల రూరల్, జూలై12 , మేజర్ న్యూస్ (సూర్య): పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గుడుంబా పై దాడులు చేపట్టినట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. అంతకు ముందు పోలీస్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రేవూరి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. మీటింగ్ లో అసిస్టెంట్ కమీషనర్ ఎక్సైజ్ నాగేందర్ రావు ,ఏ.ఈ.ఎస్ మురళీధర్, టాస్క్ ఫోర్స్ సీఐ ,పరకాల స్టేషన్ ఎస్ ఐ లు, సిబ్బందితో కలిసి పాల్గొన్నట్లు తెలిపారు. గుడుంబా పై ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు.అందులో బాగంగా గుడుంబా కేసులలో ఉన్న ఇద్దరినీ గీసుగొండ తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. కాగా సాయంత్రం నాగారం గ్రామ శివారులో రూట్ వాచ్ నిర్వహించి గుడుంబా రవాణా చేస్తున్న చిట్యాల మండలానికి చెందిన అజ్మీరా సుమన్, అజ్మీరా రజిత అనే ఇద్దరినీ అరెస్ట్ చేసి 20లీటర్ల గుడుంబా, ఒక బైకు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. దాడులలో ఎస్సై డి. సులోచన,లక్ష్మణ చారి, హెడ్ కానిస్టేబుల్,సమ్మయ్య, కానిస్టేబుల్స్విజయ్ కుమార్, దిలీప్ పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ

# ప్రజాదర్బార్‌లో పోలీస్ సేవలు భేష్

### విధులలో భాగంగా పసిపాపను లాలిస్తూ తల్లికి బాసటగా నిలిచినా మహిళా కానిస్టేబుల్

### నడవలేని వికలాంగురాలికి సైతం నడిపించిన మహిళా పోలీసులు



కొత్తగూడ, జులై,12,(మేజర్ న్యూస్ (సూర్య): కొత్తగూడ మండల కేంద్రం లో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికా



రులతో కలసి మంత్రి సీతక్క, ఏజెన్సీ గ్రామా ల్లోని ప్రజల సమస్యల విన తులు స్వీకరిస్తున్న క్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఒక మహిళా తన సమస్యను విన్నవించు క్రమంలో తన పాపను మహిళా కానిస్టేబుల్ సుమలత, ఎత్తుకొని లాలిస్తున్న తల్లికి బాసటగా నిలిచింది.తల్లి సానుకూలంగా తన సమస్యను ప్రజాదర్బార్ లో విన్నవించుకుంది.అనంతరం అక్కడే విధులు నిర్వహిస్తున్న సుమలత తో పాటు సౌభాగ్య మహిళా కానిస్టేబుల్స్ నడవలేని స్టితిలో ఉన్న వికలాంగురాలిని సైతం తామే రెండు కాళ్ళు గా మారి వినతి సమర్పించడానికి ప్రజా ధర్బార్ వైపుతీసుకెళ్లడం జరిగింది.ప్రజాధర్బార్, లోకోసంవచ్చినవార ౌత మరియు అధికారులు ఈ సంఘటన చూసి శబాష్ మహబూబాబాద్ పోలీస్ అని మహిళా కానిస్టేబుల్స్ సుమలత, సౌభాగ్యలను అభినందనలతో ముస్చెత్తారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి ఆత్మీయ వీడ్కోలు సమావేశం



పెద్దవంగర జులై 12సూర్య మేజర్ న్యూస్: రామచంద్ర తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో తొమ్మిది సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీ అయిన గుర్రం శేఖర్ కి ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు ఘనంగా వోడ్కోలు పలికారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిథిగా వచ్చేసిన చిట్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్,పాఠశాల హెచ్ఎం సతీష్ లు మాట్లాడుతూ ఉద్యోగి కి బదిలీలు సహజమన్నారు... అంకిత భావం తోపనిచేస్తే తగిన గుర్తింపు ఉంటుందన్నారు. శేఖర్ సమయపాలన మరియు విధులను సమర్ధవంతం గా చేసే వారని కొనియాడారు..ఉత్తమ భోధన తోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు.కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కళ్యాణి ,ఉపాధ్యాయులు సోమరపు ఐలయ్య,యాకుబ్ పాషా,మురళి,ప్రభాకర్ బాలరాజు,ఎర్ర వెంకన్న,జనార్ధన్,అజయ్,మాజి సర్పంచ్ చిలుకమ్మ,అంగన్వాడీ టీచర్ మమత గ్రామస్థులు,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## గుమస్తా సంఘం నూతన కమిటీ ఎన్నిక



కేసముద్రం, జూలై 12, మేజర్ న్యూస్ (సూర్య): ఐఎఫ్‌టీయు అనుబంధ కేసముద్రం గుమస్తాల సంఘం నూతన కమిటీని గౌరవ అధ్యక్షుడు ముత్యాల శివకుమార్, రాష్ట్ర నాయకుడు శివారపు శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం మార్కెట్ ఆవరణలో ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా బొల్లు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కొడకండ్ల ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆరెపు మధు, సిరికొండ శ్రీకాంత్, సహాయ కార్యదర్శిలుగా లెక్కల దేవేందర్ రెడ్డి, బానోత్ హన్మ, కోశాధికారిగా ఆకారపు రవీంద్రాచారి,గౌరవ సలహాదారులుగా బైరు శ్రీనివాసులు,మిరియాల యాకయ్య, బొల్లు చంద్రయ్య, కూన సారయ్య, ముత్యాల స్వామి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బొల్లు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొడకండ్ల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గుమస్తాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీలో తమకు బాధ్యతలు అప్పగించినందుకు సహకరించిన గుమస్తా సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమోషన్, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



తొర్రూరు జులై 12 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మండలంలోని హరిపిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల ప్రభుత్వ నిర్వహించిన బదిలీల్లో వెళ్లిన ఉపాధ్యాయులతో పాటు ప్రమోషన్‌లో వచ్చిన ఉపాధ్యాయులను శుక్రవారం పాఠశాలల్లో ఉపాధ్యాయు లు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎల్. శ్రీనివాసులు, విజయలక్ష్మి లతోపాటు పాఠశాలకు ప్రమోషన్ పై వచ్చిన చంద్ర ప్రకాష్, రాజుల తోపాటు రవీందర్, ఆంజనే యులును శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని తెలిపారు ఉద్యోగులకు బదిలీలు తమ వృత్తిలో భాగం అన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి కష్టపడి చదివి సమాజంలో ఉన్నత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిట్టకోల రవి, కొరవి సుధాకరా చారి, మధుకర్, రాజేశ్వర్, నారాయణ, కుమార్, సంపత్ కుమార్, శంకర్, తస్లీమా సుల్తానా, మహేందర్, సంపత్, నిమ్మల రవి, మౌనిక, సతీష్, పాల్గొన్నారు.

# నేషనల్ హైవే భూసేకరణపై రైతులతో సమావేశం

### మెరుగైన పరిష్కారం అందించేందుకు
### ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ జూలై 12,మేజర్ న్యూస్ సూర్య :గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే భూసేకరణపై రైతులు ఎలాంటి అపోహలు చెందొద్దని, మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే నిర్మాణానికి భూసేకరణపై టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ప్రాజెక్ట్ ల కోసం భూ సేకరణ చేయడం జరుగుతుందని భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల అభీష్టం మేరకు భూసేకరణ చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో భూపాలపల్లి జిల్లాలో సింగరేణి ఓపెన్ కాస్ట్ ల కోసం భూసేకరణ చేయడం జరిగిందనీ ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగలేదని ఆయన గుర్తు చేశారు.రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం సమర్పించగా రైతుల



డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తామని కలెక్టరు తెలిపారు.ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, నేషనల్ హైవే ఈ ఈ మనోహర్,మూడు మండలాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.





# పరకాలను డ్రగ్స్ ,గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి

### గ్రామాల్లో గుడుంబా అమ్మిన,తయారు చేసేవారిపై కేసులు పెట్టండి
### డ్రగ్స్ బారిన పడకుండా యువతలో చైతన్యం తేవాలి
### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, జులై 12 మేజర్ న్యూస్ (సూర్య) , గంజాయి, డ్రగ్స్, గుడుంబా పై ఉక్కుపాదం మోపాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పోలీసులకు సూచించారు. శుక్రవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ శాఖ అధికారులతో డ్రగ్స్, గంజాయి, గుడుంబా అక్రమ రవాణా నిర్మూలనకై పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గుడుంబా అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి అని, దీనికి రెవెన్యూ,పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. నాటు సారాయి తయారు, రవాణా, సేవించే





ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. గుడుంబా నివారణకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యువత డ్రగ్స్ , మత్తు పదార్ధాల వైపు మొగ్గు చూపి వారి ప్రాణాలకు ముప్పు తెచ్చుకుంటున్నారని, డ్రగ్స్ అమ్మిన వారి పై, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్ధాలు నిర్మూలించడం కేవలం పోలీసు, ఎక్సైజ్ వారితో సాధ్యం అవుతుందని తెలిపారు. నాటు సారాయికి ఉపయోగించే ముడి పదార్ధాలైన బెల్లం, పటిక అమ్మేవారిని ముందే గుర్తించి సంబంధిత తహశీల్దార్ ల ముందు బైండోవర్లు చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చేవారిపై కఠినంగా వ్యవరించాలన్నారు. గంజాయి, మత్తు పదార్ధాల సేవించే వారిపై,అక్రమ వ్యాపారం చేసేవారి పై రహస్యంగా సమాచారం సేకరించి, కేసులు నమోదు చేయాలన్నారు.

# ప్రేమోన్మాది బన్నీ అరెస్ట్

నర్సంపేట జూలై 12 మేజర్ న్యూస్ (సూర్య): దీపిక ను తనకు దక్కకుండా చేస్తున్నారనే కోపంతో ప్రియురాలి తల్లి తండ్రులను నరికి చంపి, ప్రియురాలు ,ఆమె తమ్ముని పై హత్య యత్నం చేసిన మేకల నాగరాజు అలియాస్ బన్నీని అరెస్ట్ చేసినట్లు ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ తెలిపారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిసిపి వివరాలు వెల్లడించారు.గూడూరు మండలం గుండెంగ కు చెందిన మేకల నాగరాజు ఆటో నడుపుతుంటూ జీవనం సాగిస్తున్నాడని,ఈ క్రమంలో గూడూరు మండలం 16 చింతల తండ కు చెందిన బానో త్ దీపిక స్కూల్ కి వెళ్ళే సందర్భం లో పరిచయం పెంచుకుని ఆమెని చూసి ఇష్టపడ్డాడని, తర్వాత దీపిక హన్మకొండ పింగిలి కాలేజీ కి వెళ్ళే సమయాల్లో నిందితుడు అక్కడే రూమ్ తీసుకుని పెయింటింగ్ పని చేస్తూ దీపికను ప్రేమిస్తున్నాడని , ఆమెకూడ అతన్ని ప్రేమించగా, 2023 అక్టోబర్ చివరలో వీరిద్దరూ హైదరాబాద్ కు వెళ్లి నవంబర్ నెలలో జగద్గిరిగుట్ట వద్ద ప్రేమ వివాహం చేసుకున్నారు.ఈ క్రమంలో దీపిక తల్లి దండ్రులు సుబేదారి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేయగా,పోలీసులు వారిద్దరినీ పిలిపించి కౌన్సిలింగ్ చేయగా, దీపిక నాగరాజు తో పాటే వెళ్ళింది. కొంతకాలం అక్కడే హైదరాబాద్ లో ఉంటున్న క్రమం లోఇద్దరి మధ్య చిన్న చిన్న గొడవలు జరగడంతో నాగరాజు తో ఉండలేనని దీపిక తన తల్లి దండ్రులకు తెలిపడంతో దీపిక తల్లి సుగుణ హైదరాబాద్ కి వెళ్లి16 చింతల్ తండ కు తీసుకొని వచ్చింది. అప్పటినుండీ దీపిక తన తల్లి దండ్రుల తోనే ఉంటుంది.తరువాత దీపిక తన వద్దకు రాకపోవడంతో ,ఆమె తల్లిదండ్రులు తనను వేరు చేస్తున్నారని కక్ష పెట్టుకొని వారిని చంపాలనే ఉద్దేశంతో హైదరాబాద్ నుండి దాదాపు 5 నెలల క్రిందట గుండెంగ గ్రామానికి వచ్చి ఆటో కిరాయికి తీసుకుని నడుపుకుంటూ నెల రోజుల కిందట నెక్కొండ లోనిఅంబేద్కర్ సెంటర్ దగ్గర కత్తులు అమ్ముతున్న వ్యక్తి వద్ద పదునైన పొడవాటి కత్తి కొని అవకాశం కోసం ఎదురు చూస్తూ తండాకు రెండు మూడు సార్లు వచ్చి పోయి చుట్టు పక్కల ఏరియా చూసి వారు ఎక్కడ ఉంటున్నారు ఎక్కడ పడుకుంటున్నారు అని రెక్కి నిర్వహించి తేది బుధవారం రాత్రి ఒంటి గంట సమయం లో తన తాత వద్ద టీవీఎస్ ఎక్సెల్ బండి తీసుకొని 16 చింతల తండ కు వెళ్లి రాత్రి సమయం లో ఆరు బయట రేకుల క్రింద రెండు మంచాలలో నిద్ర పోతున్న దీపికను కత్తి తో నరకగా అడ్డు వచ్చిన దీపిక తల్లి సుగుణ ను, తండ్రి శ్రీనువాస్ లను విచక్షణ రహితంగా నరికి, ఇంట్లో నిద్రిస్తున్న దీపిక తమ్ముడు మదన్ లాల్ మెడపై కత్తి తో నరకాడు . దీపిక తల్లి సుగుణ అక్కడిక్కడే మృతి చెందగా, తండ్రి శ్రీను ఏరియా ఆసుపత్రి నర్సంపేట కు తరలించగా అక్కడే చనిపోయాడు, భయంతో మదన్ లాల్,దీపిక లు పారిపోగా, ఇంతలో ఊరిలో వాళ్ళు అక్కడికి చేరుకోగా వారిని చూసి నాగరాజు పారిపోయాడని అని తెలిపారు. గురువారం అర్ధరాత్రి నెక్కొండ సీఐ ,ఎస్ఐ లఆధ్వర్యం లో టీంలు గా ఏర్పడి నిందితున్ని పట్టుకునుటకు ప్రయత్నించగా వడ్డేపల్లి జంక్షన్ వద్దనిందితున్ని పట్టుకుని విచరించగా తాను ప్రేమించిన అమ్మాయిని తనకు దక్కకుండా చేసిన కుటుంబాన్నినాశనం చేయాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం ఒక కత్తిని కొని, ముందుగా రెక్కి చేసుకుని పథకం ప్రకారం హత్య చేసినట్లు తెలిపాడని అన్నారు. ఇద్దరినీ హత్య చేసి, మరో ఇద్దరిని కూడా హత్య చేయడానికి ప్రయత్నించడాని మృతుడు శ్రీను వాస్ తల్లి భా నోత్ ఈరమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో నిందితుడు మేకల నాగరాజు అలియాస్ బన్నీ పై కేసు నమోదు రిమాండ్ కు తరలిస్తున్నట్లు డి సి పి రవీందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసిపి కిరణ్ కుమార్,చెన్నరావుపేట, ఖానా పురం,దుగ్గొండి, నెక్కొండ,నల్లబెల్లి ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలి

### పల్లెబోయిన అశోక్, చొప్పరి సోమయ్య



వర్ధన్నపేట.జూలై12(మేజర్ న్యూస్ సూర్య); తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్వోలకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి సంబందించిన పోస్టర్లను ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ముదిరాజులకు ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేస్తే ముదిరాజులకు ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చెరువులు కుంటల ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని కోరారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరోటి సదానందం, నాయకులు కోటి,చెవ్వ కాశీనాథం, అల్లాడి నరసయ్య, గుండా రాకేష్, భూష సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



### కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

## పిల్లల వ్యక్తిత్వం పిల్లల్లో న్యాయకత్వ లక్షణాలపై అవగాహన సదస్సు




వెంకటాపురం నూగూరు జులై 12 సూర్యా మేజర్ న్యూస్: పిల్లలు అందరూ మంచిగా చదువుకొని జ్ఞానం పెంచుకోవాలని పిల్లల పార్లమెంట్లో ఉన్న పదవుల ద్వారా మీలో నాయకత్వ లక్షణాలు పెంపొందాలని జడ్. పి. ఎస్.ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరావు అన్నారు వెంకటాపురం మండలం ఆలుబాక జడ్.పి.ఎస్.ఎస్ పాఠశాలలో పిల్లల వ్యక్తిత్వం మరియు పిల్లల్లో న్యాయకత్వ లక్షణాల పై అవాహన సదస్సు కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా జడ్. పి. ఎస్.ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరావు పాల్గొనటం జరిగింది. పిల్లల హక్కులు గురించి తెలియజేయడం జరిగింది. పిల్లల పార్లమెంట్ యొక్క ఉపయోగాలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమానికి కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ నుంచి వెంకటాపురం కోఆర్డినేటర్ హనుమంతు వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్ యనిమేటర్స్ ప్రశాంత్, నరేష్,ఉష ,పద్మ ఇందిరా పాల్గొన్నారు.

## మహిళల రక్షణ చట్టాలపై అవగాహన




మహబూబాబాద్ రూరల్, జూలై 12, మేజర్ న్యూస్(సూర్య): శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి, మరియు మానవ అక్రమ రవాణా గురించి ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్ నేరాలపై షీ టీం ఎస్ఐ సునంద విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అపరిచిత



వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల మరియు విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. గ్రామాలలో ఎవరైనా డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడిన ఎవరైనా విక్రయించిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ హెచ్ పి ఎస్ హై స్కూల్ సెకండ్ హెచ్ఎం శ్రీ డానియల్ సీనియర్ అధ్యాపకులు దుర్గయ్య మరియు యొక్క అధ్యాపక సిబ్బంది, షీ టీం ఏఎస్ఐ ఆనందం, రమేష్,ఏ హెచ్ టి యు డబ్ల్యూ పి సి సుప్రజ, మరియు భరోసా జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

**ముందు చూపుతో మాజీ సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం చేపట్టారు**

**రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని కొనసాగించడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



కమలాపూర్ 12 మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కమలాపూర్ మండల కేంద్రంలోని ఎం జె పి బాలుర పాఠశాలలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. దానికి ముందు ఎం జె పి బాలుర పాఠశాల ఎన్.సి.సి విద్యార్థులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హరితహార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించడం చాలా సంతోషకరం అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ ముందు చూపుతో హరితహారం కార్యక్రమం చేపట్టడం ద్వారా ఎంతో మేలు జరిగిందని గత ప్రభుత్వం హరితహారం కోసం చాలా నిధులు కేటాయించడం జరిగిందనీ తెలిపారు. చెట్లను పెంచడం ద్వారా పల్లెల్లో పచ్చదనంతో ఎంతో ఉల్లాసంగా ఉంటుందని, చెట్లు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో ఉపయోగపడతాయనీ అన్నారు. చెట్ల ద్వారా వచ్చే గాలి స్వచ్ఛమైనదనీ ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద చెట్లు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సత్యనారాయణ రావు, ఎంపీడీవో గుండె బాబు, ఎం జె పి బాలుర పాఠశాల ప్రిన్సిపల్



రవీందర్, ఏపీవో రమేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ బియ్యం అక్రమ నిలువలపై

# టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

**200 క్వింటానుల బియ్యం స్వాధీనం**

**ఇద్దరి పై కేసు నమోదు... డీసీఎం వాహనం సీజ్**

**నడికుడ మండలం చర్లపల్లిలో ఘటన**

పరకాల రూరల్ జులై 12 మేజర్ న్యూస్: నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో అక్రమ రేషన్ బియ్యం నిల్వ లపై గురువారం అర్ధరాత్రి టాస్క్ ఫోర్స్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. 200 కింటన్ల రేషన్ బియ్యం స్వాధీన పరుచుకొని ఇద్దరి పై కేసు నమోదు చేసి ఒక డీసీఎం వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేశారు . స్థానిక పోలీసుల కథనం ప్రకారం నడికుడ మండలం చర్లపల్లి గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా అక్రమ రేషన్ బియ్యం దందా నిర్వహిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు గురువారం అర్ధరాత్రి టాస్క్ ఫోర్స్ అధికారులు గ్రామంలో దాడులు నిర్వహించగా గ్రామానికి చెందిన తుర్పాటి ఐలయ్య,, బండి శంకర్. గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ అక్రమ రేషన్ బియ్యం తరలింపుకు వాహనం సిద్ధం చేసి





ఇండ్లలో సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యం నిలువలపై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి సీజ్ చేయడం జరిగింది. ఇద్దరిపై కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించి కేసు దర్యాప్తు చేపట్టడం జరిగిందని ఎస్త్సై రమేష్ తెలిపారు.

### రేషన్ బియ్యం దందాకు జీవం పోసేది రేషన్ డీలర్లే

మండలంలోని గ్రామాలలో రేషన్ డీలర్లు గ్రామ ప్రజలకు రేషన్ బియ్యం సరఫరా చేయకుండా బయోమెట్రిక్ మిషన్ లో తంబు వేయించుకొని ఒక కిలో రేషన్ బియ్యానికి ఏడు రూపాయల చొప్పున నగదు గ్రామ ప్రజలకు అందజేయడం జరుగుతున్నదని అలా పోగు చేసిన బియ్యం 17 రూపాయలకు రేషన్ దందా నిర్వహించే వారికి కట్టబెడుతున్నారని ఈ రేషన్ దందాకు రేషన్ డీలర్లే జీవం పోస్తున్నారని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు . రెవెన్యూ అధికారులు రేషన్ షాప్ పై ప్రత్యేక దృష్టి పెడితే రేషన్ బియ్యం దందాకు తెరపడుతుందని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు..

## మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకొని

# పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### సెర్ఫ్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై అవగాహన కార్యక్రమం

వరంగల్ టౌన్, జూలై 12 , మేజర్ న్యూస్: ఇందిరా మహిళా శక్తి పథకాన్ని వినియోగించుకొని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెర్ఫ్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఇందిరా మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘా లలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. మహిళలు వ్యాపారం ప్రారంభించే ముందు తమ వద్ద ఉత్పత్తి అయ్యే వస్తువుల మార్కెటింగ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యాపార రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. డిమాండ్ ప్రతిపాదికన ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.జిల్లాలో 1763 లబ్ధిదారులకు వచ్చే వంద రోజుల్లోపాడి గేదెల పెంపకం, బ్యాక్యాడ్ పౌల్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్, మిల్క్ పార్లర్లు, మొబైల్ ఫిష్



రిటైల్ అవుట్లెట్, వ్యవసాయ అద్దె పరికరాల కేంద్రం తదితర సెక్టార్లలో జీవనోపాధి కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఆదనవు కలెక్టర్ జి. సంధ్యారాణి మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం స్వీకారం చుట్టిందని తెలిపారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పౌల్ట్రీ ఫారాలు, పాడి పశువుల యూనిట్లు, కోళ్ల ఫారాలు, మిల్క్ పార్లర్లు, చేపల విక్రయ కేంద్రాలు,మైక్రో ఎంటర్ప్రైజెస్, స్టిచ్చింగ్ సెంటర్, మీసేవ, ఈవెంట్ మేనేజ్మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, కష్టం హైరింగ్ సెంటర్, కామన్ ప్రాసెసింగ్ సెంటర్స్, వంటి 14 యూనిట్లను స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకొనుటకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు.సమావేశంలో డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జెడ్పి సీఈవో రామిరెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలీ రాజు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు, అన్ని మండలాల డిపిఎం, ఏపీఎం, సీసీలు, వివోలు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రేమోన్మాదికి ఉరిశిక్ష వేయాలి

### బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించిన బిఆర్ఎస్ నాయకులు



చెన్నారావుపేట జూలై 12 (సూర్య మేజర్ న్యూస్): ప్రేమోన్మాది దాడిలో తల్లిదండ్రులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధితురాలు దీపిక తన సోదరుడు మదన్ లాల్ ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను బిఆర్ఎస్ మండల నాయకులు అడిగి తెలుసుకున్నారు. అలాగే బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. ప్రేమోన్మాది దాడిలో తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో ఉన్న బాధితులను అక్కున చేర్చుకుని ఆ కుటుంబానికి అండగా నిలిచి అన్ని విధాల వైద్య సేవలు అందించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి గిరిజన జాతి పక్షాన ధన్యవాదాలు తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన ప్రభుత్వానికి పట్టింపు లేకపోవడం స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మండల వాసి అయి ఉండి కూడా అండగా లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. మానవతా దృక్పథం మరిచి కాంగ్రెస్ నేతలు మాట్లాడటం మంచి పద్ధతి కాదని అన్నారు.బాధిత కుటుంబానికి అండగా ఉండేది పోయి.. పరామర్శలకు వెళ్లిన వారు శవ రాజకీయాలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు.రాష్ట్రంలో శాంతి భద్రతలను అదుపులో లేకనే ఇలాంటి అఘాయిత్యాలు జరుగుతున్నాయని ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. బాధిత కుటుంబానికి మద్దతుగా నిలబడి నిందితుడిని కఠినంగా శిక్షించాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే కనీసం మద్దతు ప్రకటించని కాంగ్రెస్ నేతలు శవ రాజకీయాలు అంటూ పిచ్చి ప్రేలాపన మాటలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. రాష్ట్రంలో గిరిజనులు, దళితుల పై దాడులు పెరిగిపోతున్న ప్రభుత్వం కనీస చర్యలకు వెనకాడడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.నేటికైనా ప్రభుత్వం, స్థానిక మండల వాస్తవ్యులు ఎమ్మెల్యే స్పందించి ప్రేమోన్మాది రాక్షసుడికి ఉరిశిక్ష అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోల్పోయి విగత జీవులుగా నిలిచిన వారికి రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బోడ బద్దు నాయక్, బానోత్ గణేష్ నాయక్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, రవి నాయక్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలి

### జంట హత్యలకు గురైన కుటుంబానికి ఎక్స్ గ్రేషియా రూ. 50 లక్షలు ఇవ్వాలి

### కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి



చెన్నారావుపేట జులై 12 (సూర్య మేజర్ న్యూస్): ప్రేమోన్మాదిని కఠి నంగా శిక్షించి జంట హత్యలకు గురైన కుటుంబానికి ఎక్స్ గ్రేషియా రూ. 50 లక్షలు ఇచ్చి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, గిరిజన సంఘం వరంగల్ జిల్లా బాధ్యులు గుగులోతు నరేష్ నాయక్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం 16 చింతల తండాలో అమాయక గిరిజనులైన బానోతు శ్రీను బానోతు సుగుణ దంపతులను అర్ధరాత్రి నిద్రలోనే హత్య చేసి వారి కుమారుడైన మదన్ లాల్, కుమార్తె దీపికను తీవ్రంగా గాయపరిచి వారి కుటుంబాన్ని శోకసముద్రంలో నెట్టి అతి క్రోరాతి క్రూరంగా చంపి వేసిన నిందితుడు మేకల నాగరాజు (బన్ని) అనే యువకుడికి వెంటనే ఉరిశిక్ష అమలు చేయాలన్నారు. అలాగే బాధిత కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా అందించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని శుక్రవారం వారు పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాకూబ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ

చెన్నారావుపేట జూలై 12 (సూర్య మేజర్ న్యూస్): విద్యార్థులకు నోటుబుక్కులను పంపిణీ చేశారు. మండలంలోని ఎల్లాయగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగోతు భద్రయ్య చేతుల మీదుగా ఉచిత నోట్ బుక్స్ ను శుక్రవారం ఇదే గ్రామానికి చెందిన మంచాల సదయ్య, భాష బోయిన రమేష్ లు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రయ్య మాట్లాడుతూ గ్రామములోని పేద, బడుగు బలహీన వర్గాల పిల్లల ఇబ్బందులను గుర్తించి తమ వంతుగా సహకారం ను అందించ డానికి ముందుకు వచ్చి 200 నోటు బుక్కులను అందించడం అభినందనీయమన్నారు. పిల్లలు వీటిని సద్వినియోగించుకొని చదువుల్లో మరింతగా రాణించా న్నారు.ఈ కార్యక్రమ ములో ఉపాధ్యాయులు కుమారస్వామి, రాణి, సత్యనారాయణ, స్వామి, యాకయ్య, పావని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమకొండలో ట్రాఫిక్ మళ్లింపు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జులై 12, మేజర్ న్యూస్: హనుమకొండలోని అశోక జంక్షన్ నుండి డిస్ట్రిక్ట్ బస్టాండ్ వెళ్లే మార్గంలో రోడ్డు మరమ్మత్తులు నిర్వహించేందుకు వరంగల్ గ్రేటర్ మున్సిపల్ అధికారులు నిర్ణయించడంతో శుక్రవారం అర్ధరాత్రి నుండి ఆదివారం వరకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టడంతో ఈ మార్గాన్ని తాత్కాలికంగా మూసి వేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. బస్టాండ్ కు వెళ్లాలనుకున్న వాహనదారులు ఏసియాన్ మాల్, బాల సముద్రం, హనుకొండ చౌరస్తా నుండి బాలాంజనేయ దేవాలయం మీదుగా డిస్ట్రిక్ట్ బస్టాండ్ కు చేరుకోవాల్సి ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ ఆ ప్రకటనలో పేర్కొన్నారు .



# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మొదటి పేజీ తరువాయి..

నుండి వచ్చే ప్రతి ,ఫలాలనువారికి, అందించాలని, వారి యొక్క జీవన ప్రమాణాలను పెంచాలని, ప్రజల రక్షణ, ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు,అనంతరం పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, వైద్య ఆరోగ్య శాఖ, రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ, విద్య వ్యవసాయం, హార్టిక ల్చర్, పామ్ ఆయిల్, అటవీ, మిషన్ భగీరథ, శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి ఎలాంటి జాప్యం లేకుండా పనులు నిర్వహిం చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, క్రమం తప్పకుండా గ్రామాల్లోని వాటర్ ట్యాంకులు క్లీనింగ్ చేపించాలన్నారు, వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,గంజాయి పండిం చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ,మాదకద్రవ్యాలు డ్రగ్స్ యువతపై దృష్టి మరలకుండా చర్యలు తీసుకోవాలని వాటి నివారణకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఐటిడిఏ) ఏటూరు నాగారం చిత్రా మిశ్రా, జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథన్ కేకన్, జిల్లా అటవీ అధికారి బత్తుల విశాల్,మహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు,గంగారం, కొత్తగూడ జడ్పిటిసిలు పుష్పలత, రమ జెడ్పి సీఈవో నర్మద, డిపిఓ హరిప్రసాద్, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమోన్మాదికి కఠిన శిక్ష పడేవిధంగా చూస్తాం

### ప్రభుత్వం నుండి ఎక్స్ గ్రేషియా అందే విధంగా చూసి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తాం

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



చెన్నారావుపేట జూలై 12 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండలంలోని 16 చింతల తండ గ్రామంలో ప్రేమోన్మాది దాడిలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శుక్రవారం పరామర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడారు. హంతకుడు ప్రేమోన్మాది మేకల నాగరాజు (బన్ని) ను ప్రభుత్వం పరంగా ఫాస్ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేవిదంగా చూస్తామని అన్నారు.అలాగే తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలు భూక్య దీపిక, మదన్ లాల్ లకు ప్రభుత్వం తరుపున ఖర్చుల నిమిత్తం రూ.4 లక్షల 25 వేల రూపాయలు అందిస్తామని అన్నారు.ప్రభుత్వం నుండి ఎక్స్ గ్రేషియా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తల్లితండ్రులను కోల్పోయిన పిల్లల చదువులు వారి రక్షణకు ప్రభుత్వం భాద్యత తీసుకుని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కల్పిస్తామని అన్నారు.అదేవిధంగా నిందితుడు నాగరాజుకు వెంటనే శిక్ష పడేలా చూస్తామని ప్రభుత్వం పిల్లలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం పంట నమోదు ప్రక్రియ చేపట్టాలి

### జిల్లాలో సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ జూలై 12,మేజర్ న్యూస్ సూర్య :జిల్లాలో వంద శాతం పంట నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ శాఖకు సంబంధించి రైతు భరోసా , పంట భీమా, పంట నమోదు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటు, వాటి తనిఖీ లు, మట్టి నమూనాలు సేకరణ, పంట దిగుబడి, లక్ష్యం, సాధింపు, వర్షాభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు భరోసా, రైతు భీమా, పీఎం కిసాన్ లాంటి పథకాలను క్షేత్ర స్థాయిలో రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వానాకాలంలో పంటలను కాపాడు కోవడానికి తీసుకునే చర్యలపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూడాలని పంటలకు సరిపడా





యూరియా , డిఏపి, ఇతర ఎరువులను అందుబాటులో ఉంచాలని, ఎరువుల కృత్రిమ కొరత, ఎరువులను అధిక ధరకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.అధిక దిగుబడి వచ్చే లాభసాటి పంటలు, మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అంతే కాకుండా ప్రతి 15 రోజులకొకసారి పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేయాలనీ, నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరి విత్తనాలు కొరత లేదని సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మిర్చి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి కొరతలేదని ఎక్కడైనా విత్తనాలు కొరత ఉన్నట్లయితే ఆయా మండల వ్యవసాయ అధికారులను కానీ లేదా జిల్లా వ్యవసాయ అధికారిని కానీ సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. మరిన్ని సలహాలు, సేవలకు జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ 7288894787 నంబర్ కు నేరుగా కాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య

హనుమకొండ జిల్లా సూర్య ప్రతినిధి, జూలై 12, మేజర్ న్యూస్: సమాజం లోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య పిలుపునిచ్చారు.శుక్రవారం కాకతీయ వైద్య కళాశాలలో ట్రైబ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 75వ వన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కే ఎన్ ఆర్ యు హెచ్ ఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య , కెయంసి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాం కుమార్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేందర్, విశ్రాంత డిఎఫ్ఓ పురుషోత్తం , డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, శ్రవణ్ లతో పాటు వైద్య విద్యార్థులతో కలిసి కేయంసి ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని వైద్య విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భవిష్యత్తు తరాల మనగడ కోసం కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు గాను విరివిగా మొక్కలు నాటాలని కోరారు. ఒక యజ్ఞం లా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపు నిచ్చారు. చెట్లను పెంచడం ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి ప్రజా చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని వైద్య విద్యార్థులకు సూచించారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే మూలా ధారమనే విషయాన్ని గుర్తించి ప్రతి పౌరుడు మొక్కలను నాటాలని సూచించారు. కెయంసి ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సవాల్



గా స్వీకరించి వన మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెయంసి జూనియర్ డాక్టర్ల సంఘం ( జూడా) అధ్యక్షులు డాక్టర్ అజయ్ కుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెడికల్ స్టూడెంట్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి అశ్విని నవదీప్, జూనియర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు .



